నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | ఆగస్టు 11. 2024 | www.navatelangana.com

నేడు మన దేశం మన బాధ్యత

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం సమధర్మ ప్రచార పరిషత్, సనాతన సందేశ కేంద్రం సంయుక్తంగా మన దేశం మన బాధ్యత అనేక అంశంపై సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కే లక్ష్మణ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ, జై భారత్ జాతీయ కార్యదర్శి రమణ మూర్తి, ఇతర ముఖ్య నాయకులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

వరద బాధితులకు తమ వంతు 'సహాయం'



నవతెలంగాణ- జడ్చర్ల

కేరళ వయనాడ్ వరద బాధితులకు మన వంతు సహాయం చేయడానికి మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మొట్ట మొదటిగా మున్సిపల్ కార్మికులు, వాటర్ సప్లై ఫిట్టర్ యాదయ్య, వాటర్ మెన్, చంద్రమౌళి ఎలక్ట్రీషన్ జంగయ్య,ఆకుల వెంకటేష్ లు తమ వంతు సహాయం చేశారు.తమ తోటి కార్మికులు వాళ్ల వంతుగా సహాయం చేస్తూ కృష్ణ, కేశవులు, దేవమ్మ, శివలీల యాదమ్మ,బాలమ్మ, భీమమ్మ, రాజు వినోద్ యాదయ్య, మొత్తం కార్మికులు, కావేరమ్మ పేట సంత బజార్లో 5,6 బృందాలుగా ఏర్పడి (అంగట్లో) షాపుల వద్ద రైతుల వద్ద నిధులు సేకరించారు. ఈ వసూలు అయినటువంటి నిధులను హైదరాబాద్ రాష్ట్ర మున్సిపల్ కమిటీకి సీఐటీయూ కమిటీకి అప్పగిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పాలక వర్గానికి కనువిప్పు కలిగించండి



నవతెలంగాణ- జడ్చర్ల

మున్సిపల్ అధికారులకు, పాలకవర్గానికి కనువిప్పు కలిగించండని పట్టణ మున్సిపల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ అన్నారు. శనివారం జడ్చర్ల మున్సిపల్ కార్మికుల 6వ రోజు దశల వారి పోరాటాల సందర్భంగా కావేరమ్మపేట మున్సిపల్ కార్యాలయం ఉన్నటువంటి మోహన్ దాస్ కరంచంద్ గాంధీజీ చిత్రానికివినతి పత్రమిచ్చారు.మున్సిపాలిటీ అధికారులకు ,పాలకులకు కనువిప్పు కలిగించాలని కోరుతూ వినతి పత్రమిచ్చారు.ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఉపాధ్యక్షులు, మున్సిపల్ జిల్లా అధ్యక్షులు, ఆకుల వెంకటేష్, మహేష్, కేశవులు,విద్యాసాగర్‌మాట్లాడుతూ మేము చేస్తున్నటు వంటి న్యాయమైన దశల వారి పోరాటాలకు అధికారులకు గాని పాలకులకు గాని ఎటువంటి కనువిప్పు కలుగలేదన్నారు. కనువిప్పు కలగాలని కోరుకుంటూ జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీజీ విగ్రహనికి వినతి పత్రం ఇచ్చామన్నారు.వాటర్‌సప్లై విభాగం చంద్రమౌళి,యాదయ్య, ఎలక్ట్రీషన్ జంగయ్య,భారతి,లక్ష్మమ్మ,ఆటోడ్రైవర్లు,గణేష్,విద్యాసాగర్,కొండయ్య, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్, నీట్ లలో అత్యంత ప్రతిభ కనబరచిన పద్మశాలి విద్యార్థినీ, విద్యార్థులకు 2023 - 24 విద్యా సంవత్సరానికి ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు తెలంగాణ పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (టిపోపా) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బోగం నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో 10 జీపీఎ సాధించిన వారు, ఇంటర్మీడియట్ లో 900 లకు పైగా మార్కులు సాధించినవారు తమ తమ ర్యాంకుకార్డులను వాట్సప్ నంబర్ 9032844017 కు ఈ నెల 15 వ తేదీ లోపు పంపించాలని వారు కోరారు. ఈ నెల 19 న రాఖీపౌర్ణమి రోజున జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాలను అందజేయనున్నట్లు వారు తెలిపారు.

'గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి'



నవతెలంగాణ-హన్వాడ /మహ్మదబాద్

మహబూబ్‌నగర్, మహ్మదబాద్ ,మండలం నంచర్లలో ఉన్న గురుకుల హాస్టల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నందు,శ్రీనాథ్ అన్నారు. శనివారం నాంచర్ల లో ఉన్న గురుకుల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ అయినా విద్యార్థులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ప్రతి గురుకులాల్లో ఏఎన్ఎం లను ను ఏర్పాటు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 100 అమలు చేయాలని కోరారు. అంటే ప్రతి గురుకులలో ఎమ్మెల్యే జడ్పీటీసీ,ఎంపీపీలు ప్రతి గురుకులకు వెళ్లి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలన్నారు. వాళ్లతో కలిసి భోజనం చేసి రాత్రి సమయంలో బసచేయాలి కానీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ కనబడుట లేదన్నారు.విద్యార్థుల సమస్యలను పరిష్కారించాలన్నారు.లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

బీసీలకు రిజర్వేషన్లు అందించడంలో శివశంకర్ కృషి అమోఘం

- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

బీసీలకు రిజర్వేషన్లు అందించడంలో ఆయన చేసిన కృషి అమోఘమని, నేడు అనుభవిస్తున్న ఫలాలు అందించిన గొప్ప మహనీయుడు పి .శివ శంకర్ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ అన్నారు. శనివారం బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో పి. శివశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కులసంఘ ప్రతినిధులతో కలిపి ఘనంగా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 20 సంవత్సరాలు తర్వాత కానీ రిజర్వేషన్ ఫలాలు అందకుండా నీలం సంజీవరెడ్డి లాంటి కరుడుగట్టిన రెడ్డి వర్గాలు అందరూ కలిసి బీసీల రిజర్వేషన్ ప్రక్రియను అందనీయకుండా కుట్రలు పన్నడం వల్ల ఎన్నో అవకాశాలు కోల్పోయన్నారు. చివరికి 1972 సంవత్సరం నుంచి రిజర్వేషన్లు అమలులోకి వచ్చి అనుభవిస్తున్న ఈ ఫలాలు శివశంకర్ కృషి అని ఆయన అన్నారు.కేంద్ర స్థాయిలో కూడా మండల కమిషన్ ప్రక్రియను అమలు చేయడంలో శివశంకర్ పాత్ర అమోఘమన్నారు. మండల కమిషన్ చైర్మన్ గా వ్యవహరించిన బీపీ. మండల్ ఉన్న కూడా జాతీయ స్థాయిలో బీసీ ముసాయిదా తీర్మానాలను తయారు చేయడంలో, అగ్రవర్ణాల కుట్రలతో అవి వీగిపోకుండా శివశంకర్ చూపిన న్యాయ పరిపక్వతను ఉపయోగించి చేసిన కృషి అమోఘమని శ్రీనివాస్ సాగర్ చెప్పారు.1993 నుంచి కేంద్ర ప్రభుత్వ సర్వీస్ లో కూడా దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లు అనుభవించడం లో కూడా శివశంకర్ పాత్రే కీలకమన్నారు. కార్యక్రమంలో మహేందర్ జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు,ప్రేమ్ సాగర్ సగర సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు,బుగ్గన్న కుమ్మరి సంఘం అధ్యక్షుడు,సారంగి లక్ష్మీకాంత్ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,దుర్గేశ్ రజక సంఘం మహబూబ్ నగర్ టౌన్ అధ్యక్షులు,గంజి ఆంజనేయులు ముదిరాజ్ సంఘం నాయకుడు, సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ, అశన్న ముదిరాజ్ బీసీ జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు,బీసీ సమాజ్ ఉద్యోగ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం,బీసీ సమాజ్ మహబూబ్ నగర్ జిల్లా కో కన్వీనర్ పి.కేశవులు. జాంద్ర సంఘం నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



పచ్చదనం స్వచ్ఛదనంలో ఆముగ్గురే.. ?

- అధికారులు వచ్చి ఫోటో ఫోజులిచ్చి పోతారు
- మొక్కలు నాటి పారిశుద్ధం చేయాల్సింది పంచాయతీ మున్సిపల్ కార్మికులే
- నాటిన మొక్కలను పెంచడం లో నిర్లక్ష్యం
- తూతూమంత్రంగా స్వచ్ఛతనం పచ్చదనం

నవ తెలంగాణ-మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1746 గ్రామ పంచాయతీలున్నాయి 19 మున్సిపాలిటీలున్నాయి. గ్రామ పంచాయతీ కార్మికులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వేల మంది ఉండగా మున్సిపల్ కార్మికులు 2200 మంది ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో చిందిస్తాయి. గ్రామ పంచాయతీలో ప్రస్తుతం సర్పంచ్ ఎంపీటీసీ, ఎంపీపీలు, జడ్పీటీసీలు పదవిలో లేరు. వీరు ఉంటే కార్యకర్తలు నాయకులతో పచ్చదనం- స్వచ్ఛదనంలో పాల్గొనే వారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ప్రత్యేక పరిపాలన కొనసాగుతున్నది. ప్రతి ఊరికీ రెవెన్యూ అధికారి మొదలుకొని జిల్లా అధికారి దాకా వివిధ ప్రభుత్వ రంగ. శాఖల నుంచి ఇంచార్జ్‌లుగా గ్రామాలల్లో కొనసా గుతున్నారు. ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని కేటాయించారు. వీరి ఆధ్వర్యంలో గ్రామాలలో మొక్కలు నాటడం, పారిశుధ కార్యక్రమాలు నిర్వహించడం జరగాలి. కానీ ఏగ్రామంలోనూ అధికారులు పార్టీలకు చెందిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం లేదు. గ్రామంలో పంచాయతీ కార్మికులుగా ఉన్న ముగ్గురు



లేక నలుగురు సిబ్బంది మాత్రమే మొక్కలు నాటే కార్యక్రమంలో ఉన్నారు. మిగతా వారంతా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. కలెక్టర్ లేక ఎంపీడీవో ఎమ్మార్వో ఉన్నత స్థాయి అధికారులు వచ్చినప్పుడు నాటిన మొక్క దగ్గరికి వచ్చి ఫోజులిస్తున్నారు. తప్ప మొక్కలను నాటే పనిలో లేరు. కార్యాలయానికి సెలవు ప్రకటించి గ్రామాలకు వెళ్లి ఫోటోలు దిగడం ఏంటని గ్రామీణ ప్రజలు చర్చించు కుంటున్నారు.ఇక జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసిన గ్రామాలల్లో స్పందన కరువు అయింది. ముఖ్యంగా నాటిన మొక్కలను సంరక్షణ బాధ్యత సైతం తీసుకోవడం లేదు. ఇప్పటికే గ్రామ పంచాయతీ కార్మికులకు పని భారం పెరిగింది. ఎనిమిది మంది పనిచేయాల్సిన గ్రామాలల్లో కేవలం ముగ్గురుతోనే పనులు చేస్తున్నారు.అందులో ఒకరు పాఠశాలలో అటెండర్ గా మరొకరు పంచాయతీ కార్యదర్శి దగ్గర ఉంటే మిగిలేది ఒక్కరే. ఆ ఒక్కరే గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్యక్రమం నిర్వహించాల్సి ఉంటుంది. వీరికి ఆరు నెలలుగా వేతనాలు లేక అవస్థలు పడుతున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులను గ్రామాలకు పంపించి స్వయంగా వారి చేతనే చెట్లను నాటిస్తే పచ్చదనం పరిశుభ్రత విజయవంతం అవుతుంది. ఆలా కాకుండా ప్రదర్శన మాదిరిగా నాటిన మొక్కల దగ్గర గుంపుగా ఫోటోలు దిగుతుండడం పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అధికారులు గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నప్పటికీ. గ్రామాలలో చెట్లు నాటడానికి ఒక చెట్టుకు 75 రూపాయలు గుంతకు 200 పూడ్చడానికి 40 ఇలా ఉపాధి హామీ పథకం నిధులు ఖర్చు పెడుతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం- స్వచ్ఛతనం కార్యక్రమం జిల్లా యంత్రాంగం చేత చిత్తశుద్ధితో పనిచేస్తే లక్షల రూపాయలు ఆదా కావడమే కాక గ్రామపంచాయతీ కార్మికులపై భారం తగ్గుతుందని పల పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం అట్టహాసంగా కొనసాగుతూ కార్యక్రమంలో ఆ ముగ్గురే అన్న చందంగా ఉంది.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొదలుకొని కలెక్టర్ దాకా పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించింది.అయితే గ్రామీణ ప్రాంతాలు పట్టణ కేంద్రాలలో ఈ పథకం అమలు తీరు చర్చనీయాంశంగా మారింది.నోడల్ ఆఫీసర్ కలెక్టర్ ఎంపీడీవోలు వచ్చి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప కార్యక్రమం లో వారి పాత్ర ఏమాత్రం లేదనే చర్చలు జరుగుతుంది. ఆరు నెలలుగా వేతనాలు అందని గ్రామపంచాయతీ కార్మికులే మొక్కలు నాటడం పారిశుద్ధ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందనీ పలువురు తెలిపారు.

ప్రకృతిలో సమతుల్యత ఏర్పడుతుంది

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్వచ్ఛతనం- పచ్చదనం కార్యక్రమం మంచి కార్యక్రమం. ఈ కార్యక్రమం వల్ల ప్రకృతిలో సమతుల్యత ఏర్పడుతుంది. వాతావరణ కాలుష్యం తగ్గడమే కాక మానవ మను గడకు ఏమాత్రం ఇబ్బందికరంగా లేకుండా చేస్తుంది. ప్రధానంగా అనారోగ్యం పాలు కాకుండా మంచి గాలి స్వచ్ఛమైన నీరు లభిస్తుంది. ప్రతిఒక్కరు స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం.

కాజా నిజాం అలీ అప్సర్
బీసీ వెల్ఫేర్ అధికారి నాగర్ కర్నూల్

ఉద్యమాల సారథి ఉపాధ్యాయుల పెన్నిధి టీఎస్ యూటీఎఫ్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో అనేక పోరాటాలు నిర్వహించి అనేక సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపించిన ఏకైక సంఘం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మాత్రమేనని హక్కులు బాధ్యతలు సంఘానికి రెండు నేత్రాలుగా పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం బాధ్యతాయుతంగా యుటిఎఫ్ కృషి చేస్తున్నదని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా టీఎస్‌యూటీఎఫ్ వ్యవస్థాపక నాయకులు ఆర్ రామ్‌రెడ్డి, కే రామదాస్ అన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ కార్యాలయం నందు శనివారం యూటీఎఫ్ పతాకాన్ని వ్యవస్థాపక నాయకులు ఆర్ రామ్ రెడ్డి ఎగరవేశారు.ఈ సందర్భంగా యూటీఎఫ్ కార్యాలయం నందు నిర్వహించిన సదస్సులో "50 వసంతాల యూటీఎఫ్ చరిత్ర- ఉపాధ్యాయుల పాత్ర" అనే అంశంపై యూటీఎఫ్ సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, కే రామదాసు మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో 1974 ఆగస్టు 10వ తేదీన యూటిఎఫ్ ఆవిర్భవించిందన్నారు. విద్యార్థులకు శాస్త్రీయమైన విద్యను అందించుటకు యూటీఎఫ్ కృషి చేస్తున్నదన్నారు. ప్రభుత్వ బడులను రక్షించుకోవడం తమ బాధ్యతగా పని చేస్తున్నామన్నారు.అనంతరం టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్రపూర్వ కోశాధికారి ఎన్ కిష్టయ్య మాట్లాడుతూ ఉద్యమాల రథసారథిగా ఉంటూ అనేక సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయుల పెన్నిధి గా ఉన్నదన్నారు.రెండు తెలుగు రాష్ట్రాలలో 1,70,000 సభ్యత్వం కలిగి ఉండి రెండు రాష్ట్రాలలో ఎమ్మెల్సీలను గెలిపించుకొని అటు చట్టసభల్లోనూ బయట ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత దశాబ్ద కాలంగా యూటీఎఫ్ అనేక పోరాటాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఇటీవలనే 20వేల



పదోన్నతులను,47 వేల బదిలీలను సజావుగా నిర్వహించేటట్లు కృషి చేశామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులోనైనా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణకై ఎంఈఓ, డిప్యూటీ ఈవో పోస్టులను పదోన్నతులతో భర్తీ చేయాలని కోరారు.అనంతరం యూటీఎఫ్ వ్యవస్థాపక నాయకులు ఆర్ రామ్ రెడ్డి కే రామదాసు ఎన్ కిష్టయ్య బాలరాజులను శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కే రవికుమార్,సీనియర్ నాయకులు ఆర్ రాంరెడ్డి ,కే రామదాసు, ఎన్ కిష్టయ్య బాలరాజు,జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, కోశాధికారి బి. భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్ ,జిల్లా కార్యదర్శులు అజయ్, కిష్టనాయక్, మన్యం, సుదర్శన్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు,నాయకులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందాం

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి
- కరపత్రాలు ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబ్ నగర్

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. శనివారం సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను సీఐటీయూ జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా కొనసాగిస్తుందన్నారు. వందరోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రజలకు అనుకూలమైన చట్టాలను మారుస్తుందన్నారు.భారత న్యాయ సంహిత 23 (బిఎన్ఎస్)ను అమలు చేయడం. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ ద్వారా పెద్ద కార్పొరేట్లకు ఆర్థిక వేసులుబాటు కల్పించే చర్యలు వేగవంతం చేసిందన్నారు. పరిపాలనకు వచ్చిన 20 రోజుల్లోనే మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 8 మంది



మైనార్టీ మతస్తులపై మూక దాడులకు పాల్పడిందని ఆర్ఎస్ఎస్ దాని హిందూ మతశక్తులు అనేక విద్వేష కార్యక్రమాలను కొనసాగిస్తుందన్నారు. ప్రపంచంలోనే భిన్నత్వంలో ఏకత్వం కలిగిన గొప్ప ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతుందని తెలిపారు.200 సంవత్సరాలు బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాడి సాధించు కున్న స్వాతంత్రం ఫలాలను బీజేపీ నీరుగారుస్తున్నదన్నారు.బీజేపీ వినాశకర చర్యలన్నిటిని కార్మిక వర్గం రైతు వ్యవసాయ కూలీలు ఐక్యంగా ఎదుర్కో వాలని ఈ నేపథ్యంలో క్విట్ ఇండియా స్ఫూర్తితో 9 నుండి 14 వరకు వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్ మాలు నిర్వహించాలని పిలు నిచ్చారు. మహబూ బ్‌నగర్ తెలంగాణ చౌరస్తాలో జడ్చర్ల, దేవరకద్ర, బాలానగర్,భూత్పూర్‌లలో జన జాగరణ 14వ తేదీ అర్ధరాత్రి వరకు నిర్వహించాలని నాయకులు పిలుపు నిచ్చారు. ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు జరిగే జన జాగరణలు జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్,సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి వరద గాలెన్న, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లబెల్లి కురుమూర్తి, జిల్లా కోశాధికారి చంద్రకాంత్, టౌన్ ,సీఐటీయూ కన్వీనర్ రాజ్ కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రవీణ్ ,భానుప్రసాద్ యాదవ్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఇక ఫ్యూచర్ స్టేట్ : ఎమ్మెల్యే

నవతెలంగాణ -మహబూబ్‌నగర్

తెలంగాణ రాష్ట్రం ఇక ఫ్యూచర్ స్టేట్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం అమెరికాలో ఐటీ సర్వ్ అలయన్స్ సమావేశం సందర్భంగా 2400 ఐటి కంపెనీల సంఘం ప్రజెంటేషన్ లో గౌరవ ముఖ్యమంత్రి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్‌ని కలిశారు. పలు ఐటి కంపెనీలు ఇచ్చిన ప్రజెంటేషన్ ను వారు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని ఫ్యూచర్ స్టేట్ గా రూపొందించే దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఐటి రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఆయన పనిచేస్తున్నారని తెలిపారు. చదువుకున్న యువతకు ఉపాధి,ఉద్యోగావకాశాలు మెరుగు పరచడానికి అనేక మార్గాలను అన్వేషిస్తున్నారని గుర్తుచేశారు. అందులో భాగంగా అమెరికాలోని ఐటి కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులను పెట్టేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.



నిండని హేమ సముద్రం

- నీరు లేక వేలవేల బోతున్న చెరువు
- ఆందోళనలో రైతులు

హన్వాడ,నాగినేనిపల్లి ,కొనగట్టుపల్లి , మాదారం ,యారోన్ పల్లి ,మునిమోక్షం, గుండాల గ్రామాల కు భూగర్భ జలాలు పెరిగి బోరు బావుల కింద వరి సాగును రైతులు అధికంగా సాగు చేసేవారు. కానీ ఈ చెరువు నిండా పోవడం వల్ల చుట్టుపక్కల గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.దింతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.



నవతెలంగాణ - హన్వాడ

హన్వాడ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో హేమ సముద్రం చెరువు నిండక వెలవెలబోతున్నది. ఈసారి సకాలంలో వర్షాలు కురిసిన చిరుజల్లులతో మెట్ట పంటలకు మాత్రమే కొంతమేరకు ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు. ఈ చెరువు నిండితే 350 ఎకరాల భూమి సాగుఅవుతున్నది. అంతేకాకుండా నాగినేనిపల్లి, కొనగట్టుపల్లి, హన్వాడ ,మాదారం,యారోన్ పల్లి, మునిమోక్షం, గుండాల గ్రామాల కు భూగర్భ జలాలు పెరిగి బోరు బావుల కింద వరి సాగును రైతులు అధికంగా సాగు చేసేవారు. కానీ ఈ చెరువు నిండా పోవడం వల్ల చుట్టుపక్కల గ్రామాలల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి అంతంత మాత్రంగానే వరి సాగు చేస్తున్నామని చేప్పారు. ప్రతి ఏడాది ఆగస్టు నెలలో కురిసే వర్షాలకు చెరువు నిండేది. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు పూర్తయిన చెరువులోకి కొంత నీరైనా రాలేదు. చిరుజల్లులతో పడే వర్షాలకు మెట్ట పంటలకు మాత్రమే ఉపయోగపడుతుంది. హేమ సముద్రం చెరువు నిండితే గ్రామంలో ప్రజలు రైతులు పంటలు వేసుకొని ఆనందంగా ఉండేవారు.అవిధంగా ఆగస్టులోనైనా చెరువులు, కుంటలు నిండితే వరి పంట సాగు చేసుకునేందుకు వీలు కలుగుతుందని రైతులు ఆశాతో ఉన్నారు.

పెద్ద వర్షాలు పడడం లేదు

ఈ ఏడాది పెద్ద వర్షాలు కురవడం లేదు. చెరువులు కుంటలు నిండితే వరి సాగు మండలంలో అత్యధికంగా సాగు చేసేవారు. మిట్ట పంటలు జొన్న, మొక్కజొన్న, కంది,పంటలుఎక్కువ సాగుచేశారు. చెరువులు, కుంటలు నిండకపోవడం వల్ల భూగర్భ జలాలు పెరగడం లేదు. బోరుబావుల కింద కొంతమేరకే వరి సాగు చేశారు.

కిరణ్ కుమార్, వ్యవసాయ అధికారి

ఘనంగా మంత్రి జూపల్లి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- పెబ్బేరు/వీపనగండ్ల

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు సూర్యవంశం భానుకుమార్ ఆధ్వర్యంలో పెబ్బేరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యవంశం భాను కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజాసంక్షేమం కోసం పాటు పడే మంత్రి కృష్ణారావు నిండు నూరేళ్ల ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సురేందర్ గౌడ్, గంధం రాజశేఖర్, రాముడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహేష్, మధు, బీచ్‌పల్లి, రమేష్, సుదర్శన్, రాములు, లక్ష్మణ్ నాయక్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

నవతెలంగాణ-పెబ్బేరు



వాహనదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ పెబ్బేరు మండల ప్రజలకు కొంత కాలంగా వివిధ రూపాల్లో అవగాహన కల్పించినా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదన్నారు. కొందరు వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా, అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడుతున్నారని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇస్తున్నారన్నారు. రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. నెంబర్ ప్లేట్‌లేని బండ్లను సీజ్ చేస్తామని, మైనర్లకు వాహనాలిస్తే తల్లి దండ్రులు శిక్షార్హులవుతారన్నారు. లైసెన్స్, నెంబర్ ప్లేట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ రైడింగ్, అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రమాదమని తెలిసినా..

- జూరాల కాలవలోకి బట్టలు ఉతకేందుకు, స్నానాలకు వెళ్తున్న జనం
- నీటి ప్రవాహానికి కొట్టుకుపోతున్న మహిళలు, చిన్నారులు
- కాలువలవద్ద రక్షణ కోసం జాలి ఏర్పాటు చేయాలంటున్న ఆయా గ్రామాల ప్రజలు
- పట్టించుకోని అధికారులు , ప్రజాప్రతినిధులు



ప్రమాదమని తెలిసినా.. కొందరు కాలువల్లోకి స్నానానికో, బట్టలు ఉతికేందుకో వెళ్లి మృత్యువాత పడుతున్నారు.. ప్రమాదాలు జరిగినప్పుడు పరిశీలనకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల సమీపంలో కాలువల్లో రక్షణ ఏర్పాట్లు చేస్తామంటారే తప్పా అనంతరం ఎవరూ పట్టించుకోవడం లేదని జూరాల కాలువ సమీపంలోని గ్రామాల ప్రజలు వాపోతున్నారు..



నవతెలంగాణ-ఆత్మకూర్

జూరాల కాలువలకు సమీపంలోని గ్రామాల వద్ద ఏర్పాటు చేసినమెట్లు ప్రమాదకరంగా మారాయి. ఆత్మకూరు పట్టణ సమీపంలో శ్రీరామ్‌నగర్ స్టేషన్‌కు వెళ్లే దారిలో జూరాల ప్రాజెక్టు నుంచి రామన్‌పాడ్ రిజర్వాయర్‌కు, రైతుల పంట పొలాలకు నీటి సరఫరా కోసం అక్కడ రెండు కాలువలు ఉన్నాయి. వీటిలో ఒక కాలువలోకి దిగేందుకు మెట్లు ఏర్పాటు చేశారు. దీంతో సమీప గ్రామాల ప్రజలు ఎక్కువగా పక్కన ఉన్న దారి గుండా కెనాల్ మెట్ల దగ్గరకు వెళ్లి స్నానం, బట్టలు ఉతకడం లాంటివి చేస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో కాలువల్లో నీటి ఉధృతి ఎక్కువగా ఉంటుంది అది గమనించని వారు మెట్ల మీదుగా లోపలికి దగడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఎంతో మంది చిన్నారులు, మహిళలు, వృద్దులు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన సందర్భాలు ఉన్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రం అధికారులు వచ్చి మెట్లు ఉన్న ప్రాంతాల్లో రక్షణ కోసం జాలిలు ఏర్పాటు చేస్తామని చెబుతారే తప్పా ఆతరువాత వాటి గురించే పట్టించు కోకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయాగ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా కెనాల్ పక్కనే స్మశాన వాటిక ఉండటంతో చనిపోయిన వారి బంధువులు, కుటుంబ సభ్యులు అంత్యక్రియలు పూర్తి చేసి స్నానాలు చేసేందుకు ఎక్కువగా ఈ కెనాల్ దగ్గరకు వస్తుటారని, పాఠశాలలకు సెలువులు వస్తే విద్యార్థులు ఈతకొట్టేందుకు కాలువల వద్ద కు వస్తుంటారన్నారు. ప్రస్తుతం కాలువల్లో నీటి ఉధృతి అధికంగా ఉందని అధికారులు స్పందించి గ్రామ సమీపాల్లోని కలువల వద్ద రక్షణ జాలీలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



ఎగ్‌కల్ఫీ సెంటర్ నిర్వాహకులను సన్మానిస్తున్న నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ -వనపర్తి

యువత స్వయం ఉపాధితో ఎదగడంతో పాటు ఇతరుకు ఉపాధి కల్పించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో న్యూరుచి ఎగ్ కల్ఫీ సెంటర్‌ను శనివారం ఆయన సందర్శించి నిర్వాహకులు సిరివాటి శంకర్ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రియేటివిటీతో ప్రజలను ఆకట్టుకునే విధంగా వ్యాపారం నిర్వహిస్తూ యువకులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఆయన వెంట నందిమల్ల అశోక్, ఉంగ్లమ్ తిరుమల్, కంచె రవి, గంధం పరంజ్యోతి, ఎర్ర శ్రీను తదితరులు ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

గోపాల్ పేట మండల కేంద్రంలోని పిహెచ్‌సిని శనివారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సందర్శించి డ్యూటీ డాక్టర్ క్లవెన్‌మార్క్‌కు పలు సూచనలు చేశారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు అందు బాటులో ఉండాలని అన్నారు. సాధారణ కాన్పులు అధికంగా చేసి సామాన్యులకు ఆర్థిక భారం తగ్గించాలన్నారు. అలాగే బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు శ్రావణ్‌కుమార్ దంపతులను పరామర్శించి వారి కూతురు చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలరాజు, మాజీ కో ఆప్షన్ మతీన్, మాజీ సర్పంచ్ శ్రీను, పట్టణ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, వైద్య సిబ్బంది కవిత, స్వాతి ఉన్నారు.

ఎస్సీ సర్టిఫికెట్ల జారీపై ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రమిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని ఎస్సీ కులాలకు చెందిన వివిధ సంఘ నాయకులు ఎస్సీ సర్టిఫికెట్ల జారీపై శనివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. ఆత్మకూరు పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద వారు ఎమ్మెల్యేను కలిసి మాట్లాడుతూ ఇటీవల ఈ ప్రాంతంలో ఎస్సీ కులానికి చెందని వారు ఎస్సీ సర్టిఫికెట్లు పొందుతున్నారన్నారు. ఎస్సీ సర్టిఫికెట్ల జారీలో సంబంధిత అధికారులు తగిన జాగ్రతలు తీసుకునేలా చూడాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సఘం, ఎమ్మార్పీఎస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నియమాలు పాటించకపోతే చర్యలు

- మదనాపురం ఎస్సై శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ- మదనాపురం



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోతే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. మదనాపురం మండల కేంద్రంలో శనివారంఆయన విలేఖరులతో మాట్లాడారు. గత కొంత కాలంగా వివిధ రూపాలలో ప్రజల కు అవగాహన కల్పిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. నెంబర్ ప్లేట్లు లేకుండా, మైనర్లు వాహనాలపై తిరుగుతూ, అతి వేగంతో ట్రిపుల్ రైడింగ్ చేస్తున్నారన్నారు. లైసెన్స్ లేకుండా, కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. నిబంధనలు పాటించ కుంటే చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ

నవతెలంగాణ -ఆత్మకూరు



ఫోన్ అందజేస్తున్న ఎస్సై నరేందర్

పోగొట్టుకున్న ఫోన్‌ను సాంకేతిక సహాయంతో రికవరీ చేసి శనివారం బాధితుడికి అందజేసినట్లు ఎస్సై నరేందర్ తెలిపారు. ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామానికి చెందిన జంగం నరసింహ గత నెల 24న జూరాల గ్రా మం నుంచి కతేపల్లికి మోటర్ సైకిల్‌పై వెళ్తుండగా మార్గ మధ్యలో తన సెల్ ఫోన్ పడిపోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సాంకేతిక సాహాయంతో ఫోన్ సింగంపేట గ్రామంలో ఉన్నట్లు గుర్తించి రికవరీ చేసుకొని బాధితుడికి అప్పగించినట్లు ఆయన తెలిపారు.

డాక్టరేట్ గ్రహీతకు అభినందనలు

నవతెలంగాణ-వనపర్తి



ఖాజా ఖమర్‌ను సన్మానిస్తున్న నాయకులు

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఆవాజ్ ఖాజా ఖమర్ రెహమాన్ ఢిల్లీకి చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుండి సోషల్ సర్వీస్‌లో డాక్టరేట్ అందుకుంది. ఈసందర్భంగా తెలంగాణ జనసమితి ఉమ్మ డి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, కొత్తకోట కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్, బీఆర్ఎస్ ఉద్యమ నేత చాంద్ పాషా శనివారం డాక్టర్ ఖాజా ఖమర్ రహమాన్‌ను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాజా ఖమర్ రహమాన్ కుల మతాలకతీతంగా మహిళను చైతన్యం చేస్తూ, వనితజ్యోతి మహిళా సంఘం ఏర్పాటు చేసి మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఆమె ఇలాంటి అవార్డులు మరిన్ని అందుకోవాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- లబ్ధిదారుల ఇంటికెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలవద్దకే పాలన అందిస్తున్నామని, కష్టాల్లో ఉండే ప్రజలు ఆఫీసులు, ప్రజా ప్రతినిధులు కార్యాలయాల చుట్టూ తిరగా ల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం ఆయన వనపర్తి జిల్లా కేంద్రంలోని 18,19,20 వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల సమస్యలు తెలుసుకొని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల దగ్గరికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రజలను ఏనాడు పట్టించుకో లేదన్నారు. ప్రజలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గరికి వస్తే గేటు కూడా దాటనీయకుండా అడ్డుకున్నారన్నారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల వద్దకే పాలన తీసుకు వెళ్లడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశమని సీఎం చెప్పారన్నారు. వారి ఆదేశానుసారం మంత్రు లు, ఎమ్మెల్యేలు, ప్రజల దగ్గరికి వెళ్లి పథకాలను అందిస్తున్నామని తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని ఏ పథకాలు పెట్టిన నేరుగా ప్రజలకు చేరాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుంద˝న్నారు. ప్రజా పాలనలో ఎమ్మెల్యే స్వయంగా తమ ఇంటి దగ్గరకు వచ్చి చెక్కులు ఇవ్వడం వల్ల మాకు ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు సత్తెమ్మ శరవంద, చంద్రకళ ఎల్‌ఐసి కృష్ణ, చీర్ల సత్యంసాగర్, నక్క రాములు సుమిత్ర యాదగిరి, భువనేశ్వరి శ్యామ్, భాష నాయక్, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

పాలశీతలీకరణ కేంద్రం ప్రారంభం



పాలశీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణం వనపర్తి రోడ్డులో ఏర్పాటు చేసిన హెరిటేజ్ పాల శీతలీకరణ కేంద్రాన్ని శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పాడి రైతులకు ఉపాధి కల్పించే దిశగా హెరిటేజ్ డెయిరీ కృషి చేస్తుందన్నారు. జిల్లాలోని రైతులు హెరిటేజ్ డైరీకి పాలు పోసి లబ్ధిపొందాలన్నారు. డెయిరీ నిర్వాహకులు పాడి రైతులకు అధునాతన పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు పాడి పశువులకు ఇన్సూరెన్స్, కల్పిస్తుందన్నారు. పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డెయిరీ రీజినల్ హెడ్ నర్సింగరావు, ఏరియా మేనేజర్ వెంకటేశం, ప్లాంట్ మేనేజర్ భూపాల్, రాజేందర్ గౌడ్, గద్వాల వనపర్తి పాడి రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగ కల్పనలో యువతకు తీవ్ర అన్యాయం



దుపల్లిలో సర్వే నిర్వహిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ- మదనాపురం

ఉద్యోగ కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు యువతకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ప్రజాతంత్ర ఉద్యమ నాయకుడు మ్యాతర్ల వెంకట్ రాములు అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో శనివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. ఉన్న ఉద్యోగాలను తీసేయడం ఘోరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్నాయని మండిపడ్డారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా మతం, కులం పేరుతో విడగొడుతూ యువతను పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. యువతను ఐక్యం చేసి నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

అనంతరం దుప్పల్లిలో డీవైఎఫ్ఐ కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా శివ, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా అజయ్, కార్యదర్శి చీర్ల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి దయాకర్, చింతకాయల శ్రీను, కోశా ధికారిగా మహేష్‌తో పాటు మరో 17 మంది సభ్యులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకు లు చెన్నయ్య, వ్య.కా.స. జిల్లా నాయకులు చీర్ల ప్రసాద్, తది తరులు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మార్కెట్ యార్డులో ఆదివారం మార్కెట్ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యే హాజరు కానున్నారన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లను శనివారం తహసీల్దార్ అబ్రహాం లింకన్, ఎస్సై శేఖర్ రెడ్డితో పాటు ఆయా శాఖల అధికారులు పరిశీలించినట్లు తెలిపారు. అదేవిదంగా కొన్నూర్ గ్రామంలో పలు భవనాలు, సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు.

శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల



నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి మండలాల సింగిల్ విండో వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు కూతురు ఎంగేజ్మెంట్ వేడుకలు శనివారం ఆ గ్రామంలోని ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. వేడుకలకు దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జెడ్పీటీసీలు పొగాకు విశ్వేశ్వర్, కృష్ణయ్య యాదవ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బిట్ల యాదగిరి, సీనియర్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, చాంద్ పాషా, దేశీ వెంకటేష్, బాలకృష్ణ, రాజ్ కుమార్, మనోజ్ కుమార్, రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘం మండల అధ్యక్షుడిగా ఆదరించండి

నవతెలంగాణ -ఆత్మకూర్



యూత్ కాంగ్రెస్ ఆత్మకూరు మండలం అధ్యక్షుడిగా తనను ఆదరించాలని ఆత్మకూరు పట్టణ యూత్ అధ్యక్షుడు సంగేపాగా వంశీ శనివారం ఒక ప్రటనలో కోరారు. మండల యువజన సంఘం అధ్యక్షుడిగా పార్టీ పరిశీలన చేస్తుందని కావున పేదింటి బిడ్డను కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కృషి కోసం ఎంత గానో కృషి చేశానని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని, పార్టీకి కట్టుబడి ఉంటానని మక్తల్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ఎంతగానో శ్రమించానన్నారు. కావున ఈ విషయాన్ని స్థానిక యువకులు గమనించి జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికలో తనను ఆదరించి మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని కోరారు.

ఉద్యోగ ఉపాధి కల్పనలో పాలకులు విఫలం

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్



నవతెలంగాణ- వనపర్తి

యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ విమర్శించారు. శనివారం వనపర్తి ఆఫీస్‌లో జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండున్నర లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు రూ. 3000 నిరుద్యోగ భృతి ఇస్తామని ఆశ చూపి మో సం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగా లు భర్తీ చేస్తామని చెప్పిందని, 8 నెలలు కావస్తున్న లక్ష ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదన్నారు. ఉద్యోగాల భర్తీలో వేగం పెంచాలన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వేరుశనగ, పత్తి వివిధ రకాల పంటలు పండుతాయని వ్యవసాయ పంటల అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. పలుగురాయి, సున్నపురాయి, నాపరాయి, వెదురు పలు రకాల ఖనిజాలు దొరుకుతాయని అందుకు అనుగుణంగా పరిశ్రమలు పెట్టాలన్నారు. వనపర్తి జిల్లాలో అనేక వనరులు ఉన్నాయని వాటిని పరిశీలించాలన్నారు. స్వయం ఉపాధి కింద పరిశ్రమలు పెట్టుకుని నిరుద్యోగులకు ప్రభుత్వ గ్యారంటీతో రూ. 25 లక్షల వరకు బ్యాంకు లోన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రమేష్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఫిట్ ఇండియా పౌండేషన్ రాష్ట్ర కార్యదర్శిగా విష్ణువర్ధన్ యాదవ్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

పెద్దకొత్తపల్లి మండలం చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన తోకల విష్ణువర్ధన్ యాదవ్‌ను శనివారం ఫిట్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్టు ఫిట్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చిన్నపాక స్వామి శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కళలుకన్నా ఆరోగ్య భారత్ నిర్మాణం కొరకు పాటు పడుతూ, జిల్లాస్థాయి నుంచి మండల స్థాయి వరకు విస్తరింప చేస్తానని ఆయన అన్నారు. తన నియమానికి సహకరించిన స్వేరో నెట్వర్క్ ఫౌండర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు, ఫిష్ రాష్ట్ర అధ్యక్షుడు చిన్నపాక స్వామి, ప్రధాన కార్యదర్శి దుస్స కుమార్ స్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఫిట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | ఆగస్టు 11, 2024 | www.navatelangana.com



'రియల్ ఎస్టేట్ వ్యాపారులను అరెస్టు చేయాలి'

నవతెలంగాణ-కందనూలు

రైతు కత్తి మల్లేష్‌ను మోసం చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులను అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, మండల కార్యదర్శి అశోక్, నాయకులు పొదిలి రామయ్య, శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో బాధితుని సీపీఐ(ఎం) జిల్లా బృందం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మండల పరిధిలోని వనపట్ల గ్రామానికి చెందిన కత్తి మల్లేష్ అనే రైతుతో పాటు మరో ముగ్గురి రైతుల దగ్గర కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపా రులు 2002లో భూమి కొని డబ్బులు ఇవ్వకుండా రిజిస్ట్రేషన్ చేసుకుని మోసం చేశారు. ఆ డబ్బులను అడగడానికి పోతే భయభ్రాంతులకు గురి చేశారు. ఇది భరించలేని కత్తి మల్లేష్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. మోసం చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ముగ్గురిని అరెస్టు చేసి రైతులను ఆదుకోవాలన్నారు వారు తీసుకున్న భూమిని తిరిగి ఆ రైతులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

వయనాడ్ వరద బాధితులకు విరాళం

నవతెలంగాణ - తిమ్మాజీపేట



కేరళ రాష్ట్రంలో వయనాడ్ ప్రాంతంలో జరిగిన భారీ వర్షాల మూలంగా వందలాది మంది చనిపోవటం ఇంకా కొన్ని శవాలు కూడా దొరకని పరిస్థితి ఊరంతా వరదల తో ఊడ్చుకుపోయింది. బ్రతికున్న వారు ఏ దిక్కు లేకుండా, కనీస సౌకర్యాలు మంచినీరు, భోజనం, వసతి, కట్టుకో వటానికి బట్టలు కూడా లేని పరిస్థితిలో దీనావస్థలో బిక్కు బిక్కుమని గడుపుతు న్న వయనాడ్ బాధిత ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపు మేరకు మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాం డిపో హమాలి కార్మిక నాయకులు శేఖర్, మధు, జీవన్ రూ.10వేలు ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్.బాలరాజుకు అందజేశారు.

తెలంగాణ గిరిజన సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ మండలం, ముక్కిడి గుండం గ్రామ తెలంగాణ గిరిజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా వడిత్య గణేష్, ప్రధాన కార్యదర్శి కాట్రావత్ సురేష్, ఉపాధ్యక్షులు దేశవత్ సురేష్, సహాయ కార్యదర్శి లావుడియా చందర్, కమిటీ సభ్యులు లావుడియా గణేష్, కొడవత్ చరణ్, సాయికుమార్, మహేష్, కే.రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ తెలిపారు.

సాంఘిక సంక్షేమ హాస్టల్ తనిఖీ

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని పాలెం గ్రామంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మాధురి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి స్థానిక హెల్త్ అసిస్టెంట్ పూన గోవర్ధన్ వివరించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్స్ యాదయ్య, రామాంజనేయులు, జయశంకర్, ఆరోగ్య సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ సుజాత, ఆశా వర్కర్ వరలక్ష్మి, హాస్టల్ వర్కర్స్ పాల్గొన్నారు.

గొర్రెల కాపరులను ఆదుకోవాలి

- **జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్**

నవతెలంగాణ-కందనూలు

గొర్రెల కాపరులను ఆదుకోవాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా పెద్దకొత్త పల్లి మండల కేంద్రంలో శుక్రవారం గొర్రెల మందపై సిమెం టు ట్యాంకర్ లారీ దూసుకెళ్లడంతో 14 గొర్రెలు మృతి చెందాయని, 20 గొర్రెల కు, పొట్టేళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. అతివేకంగా ట్యాంకర్‌ను నడిపి గొర్రెల మృతికి కారణమైన డ్రైవర్‌పై చర్య తీసుకోవాలన్నారు. అదేవిధంగా గొర్రెల కాపరుల కుటుంబాలకు రూ.10లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆ గొర్రెలే వారి బతుకు తెరువని, గొర్రెలు ఇలా యాక్సిడెంట్‌లో మరణించడంతో గొర్రెల కాపర్లు వీదినాపడ్డారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించి గొర్రెల కాపరులైన శారద, కతాల మల్లయ్య, గోపాల చిన్న బాలయ్యల కుటుంబా లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అస్తమించిన ఎర్ర సూర్యుడు సీనియర్ డీఎస్ రామచంద్రరావు : ఆనంద్ జి

నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్



సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో సుదీర్ఘకాలం ఆఫీస్ కార్యదర్శిగా, కోశాధికారి గా పనిచేసిన సీనియర్ డీఎస్ రామచంద్రరావు(90) శనివారం తెల్లవారు జామున 4గంటలకు హైదరాబాద్ కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో ఎం.శివ శంకర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ కపిలవాయి గోపిచారి, సహాయ కార్యదర్శి కుట్ర శేఖర్, కొత్త రామస్వామి, బాపనపల్లి నాగ య్య, చిన్న పాగ శ్రీనివాసులు, వాడాల బాలపీరు, వెనుపోతుల ప్రకాష్, అంజనే యులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హిజ్రా నాగశ్రీ అనుమానాస్పద మృతి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని నంది వడ్డేమాన్ గ్రామానికి చెందిన అబ్బ లక్ష్మయ్యకు ముగ్గురు కుమారులు. ఇందులో పెద్ద కుమారుడైన ఇజ్రా నాగశ్రీ అలియాస్ అబ్బ నరేందర్(26) ఝాన్సీనగర్ మహబూబ్‌నగర్‌లో నివాసం ఉంటూ భిక్షాటన చేసుకుంటు్న లక్ష్మయ్య తెలిపారు. గత ఐదేళ్ల క్రితం నాగశ్రీ మహబూబ్‌నగర్‌లో పాత పాలమూరుకు చెందిన తిమ్మాపురం రమేష్ సన్నాఫ్ వెంకటయ్య అను వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్లు తెలిపారు. శనివారం మధరాత్రి 2గంటలకు ఇజ్రా నాగశ్రీ ఝాన్సీనగర్‌లోని తాను ఉండే ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని చనిపోయినట్లు రమేష్ ఫోన్ చేసినట్లు తెలిపారు. ఆయన వెంటనే స్పందించి తాను సంఘటన స్థలానికి చేరుకున్నాడు. అప్పటికే చనిపోయాడని చెప్పారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురిలో శవం ఉన్నట్లు తెలిపారు. నాగశ్రీ మరణానికి రమేషు కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. రమేష్‌పై చట్టపరమైన విచారణ చేసి న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

శనేశ్వర స్వామికి తిల తైల అభిషేక పూజలు

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రావణ మాసం షష్టి శనివారం శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకం గా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి, ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటీ సభ్యులు, వీరశేకర్, ప్రభాకర్, పుల్లయ్య ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, జయంత్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-తెలకపల్లి



పేద ప్రజల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తామని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల సమావేశపు హాలులో రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుమిత్ర, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, ఎంపీటీసీలు విజయలక్ష్మి, ఉమాదేవి, శివారెడ్డి, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ సర్పంచులు నరేందర్ గౌడ్, బాలగౌడ్, మండల పార్టీ నాయకులు, యువజన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు..

బలవుతున్న మూగజీవాలు



> 18 రోజుల వ్యవధిలో వేరు వేరు చోట్ల రెండు మూగజీవాలు విద్యుత్ షాకుతో బలి, శనివారం తెల్లవారుజామున అయ్యవారిపల్లి తండాలో గ్రామా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ షాక్ గురై ఆవు మృతువాత గమనించిన యజమాని కౌలు రైతు సంఘటన స్థలం వద్ద రోదిస్తున్న రమావత్ జ్యోతి, సర్రాం రైతుకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆవు విలువ రూ.60వేలు ఉంటుందని రైతు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

నవతెలంగాణ-ఉప్పునుంతల

అధికారుల నిర్లక్ష్యం, పట్టింపులేని తనంతో కంచలేని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదం పొంచి ఉన్నాయి. గ్రామాలలో ప్రజ అవసరాల నిమిత్తం విద్యుత్ అధికారులు ట్రాన్స్ ఫార్మర్లను, రైతుల పంట పొలాల వద్ద ఏర్పాటు చేశారు. కానీ వాటి చుట్టూ కంచె ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. మండలంలోని చాలాచోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె లేకపోవడంతో పాటు వాటి కొరకు ఏర్పాటు చేసిన దిమ్మెలు సైతం చాలా తక్కువ ఎత్తులో ఉన్నాయి. మరికొన్ని చోట్ల వర్షాకాలం కావడంతో విద్యుత్తు దిమ్మెలా ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర గడ్డి పెరిగి పొదల్లో కమ్ముకొని గ్రామాల లైన్మెన్‌లా నిర్లక్ష్యానికి ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ప్రమాదం నెలకొంది. మండలం పరిధిలోని వెల్టూరు ఎస్సీ కాలనీ రోడ్డు పక్కనే ఉన్న గ్రామా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు నోచుకోకుండా దర్శనమిస్తున్నాయి. తిరుమలాపూర్ వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర తరచుగా మూడుసార్లు భూమి నుంచి వచ్చే ఆర్తు షాక్‌కు గురై చనిపోయినట్లు రైతు జిల్లెల మల్లారెడ్డి తెలిపారు. ప్రమాదం జరిగి నెల గడుస్తున్నా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయలేదని నిర్లక్ష్యం వల్ల మరిన్ని సంఘటనలు జరిగే అవకాశం ఉందని గ్రామ రైతులు అంటున్నారు. మృతి చెందిన పశువుల యజమానులకు పరిహారం చెల్లించి, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమత్తులు చేయించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తిర్మలాపురం గ్రామ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజలకు రైతులకు తప్పని తిప్పలు..

మండలంలోని పలు గ్రామాల్లో రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రజలతోపాటు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామాల్లో నిత్యం జనాలు తిరిగే ప్రాంతంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. తక్కువ ఎత్తుగా ఉండటంతో పాటు కంచె లేకపోవడంతో రైతుల పశువులు మృత్యువాతకు గురవుతున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో దిమ్మెలకు సైతం షాక్ రావడంతో పశువులు మృతి చెందిన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

కంచలేని ట్రాన్స్‌ఫార్మర్లు..

మండల కేంద్రంతోపాటు పెద్దాపూర్, తాడూరు, వెల్టూరు, పెనిమిళ్లలో సబ్ స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారుగా 2,160 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉన్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. గ్రామాల్లో, వ్యవసాయనికి వినియోగించే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఎక్కడా కంచెలు ఏర్పాటు చేయలేదు. పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని గ్రామాలలో, పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి కంచెలను ఏర్పాటు చేయాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

> **కంచెలు ఏర్పాటుపై అధికారుల దృష్టికి తీసుకెళ్లాం..**
>
> వర్షాకాలం కావడంతో గ్రామాల్లో లైన్‌మెన్‌లకు సూచనలిస్తున్నాం. ప్రమాద భరితంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, చెట్లు, గడ్డి తొలగించాలని సూచించాం. కొన్ని చోట్ల తొలగించి నా దృష్టికి తెచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదభరితంగా ఉంటే తక్షణమే ప్రజలు, రైతులు మా దృష్టికి తీసుకురావాలి. విద్యుత్ షాక్ గురై చనిపోయిన మూడు పశువులకు ప్రభుత్వం నుంచి రైతులకు రూ.40వేలు సహాయం చేస్తుంది. నష్టపరిహారం చెక్కులు రైతులకు అందజేశాం. రైతులు మూగజీవాలను ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా గ్రామాల్లో టామ్‌టామ్ చేపించి అవగాహన కల్పిస్తాం.
>
> **- అమర్ సింగ్, విద్యుత్ ఏఈ, ఉప్పునుంతల మండలం.**



ఘనంగా యూటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కందనూలు

యూటీఎఫ్ ఏర్పాటై 50ఏళ్లు పూర్తైనందున ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ వేడుకలను టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సి.తిరుపతయ్య అధ్యక్షతన జిల్లా కేంద్రంలో సీనియర్ నాయకులు ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా పూర్వ కోశాధికారి యం.లక్ష్మయ్య యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 1974 ఆగస్టు 10న అన్ని యాజమాన్యాల సమస్యలపై ఉద్యమించడానికి ఆనాడు యూటీఎఫ్ ఏర్పాటు ఒక చారిత్రక సంఘటన అనీ, ఆ రోజుల్లో పాఠశాలలు వివిధ యాజమాన్యాల పరిధిలో ఉండి వేర్వేరు సమస్యలతో సతమతమవుతున్న క్రమంలో అన్ని యాజమాన్యాల పాఠశాలలను ఏకంచేసి ఉమ్మడి పోరాటాలు చేసి ఎన్నో సమస్యలను పరిష్కరించిన ఘన చరిత్ర యూటీఎఫ్‌దే అని కొనియాడారు. సీనియర్ నాయకులు ఇ.సత్యానారాయణ రెడ్డి మాట్లాడుతూ యూటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు మైనేని వెంకటరత్నం, అప్పారి వెంకటస్వామి వంటి నాయకుల నిస్వార్థ పోరాటాల వలన నేడు ఉపాధ్యాయులు ఇటువంటి వసతులు పొందగలిగారని అదే వారసత్వాన్ని నేటికీ కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో టీఎస్ యూటీఎఫ్ కూడా సమస్యల సాధనలో ముందు వరుసలో ఉందన్నారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.శ్రీధర్ శర్మ జిల్లా పూర్వ అధ్యక్షులు పి.వహీద్ ఖాన్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.సత్యం, డి.శేషగిరి, జి.బాల్‌రాజు, ఎ.శివకుమార్, సి.బాల లక్ష్మయ్య,



ఎస్.ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం కల్వకుర్తి పట్టణంలో శనివారం స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ సీని యర్ నాయకులు రాధాకృష్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. యూనియన్ సీనియర్ నాయకులు నెహ్రూప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, ఏ.చిన్నయ్య, లింగమయ్య, విజయ్ కుమార్, చంద్రశేఖర్, కృష్ణ గౌడ్, ఎల్లయ్య, వెంకటేశ్వర గౌడ్, నరేష్, నరసింహులు, జంగయ్య, నాగభూషణం పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలను ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ యువ నాయకులు దండు నరసింహ, మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, మాజీ సర్పంచ్ రామ్‌లాల్ నాయక్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఎంపీపీ





ప్రారంభించారు. 45 మంది కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. తరువాత బాలుర గురుకుల పాఠశాల, బాలికల కస్తూర్బా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, సింగిల్ విండో అధ్యక్షులు బుడుగు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు రవికుమార్, శశికళ శివశంకర్, ఆంజనేయులు, రామచంద్రయ్య, వెంకటస్వామి, పద్య నాయక్, మాజీ సర్పంచులు గట్టయ్య, పగడాల చిన్నయ్య, నాగమ్మ కురుమయ్య, పుట్ట కృష్ణవేణి రాముడు, దేవేందర్, ప్రభుత్వ అధికారులు, నాగర్‌కర్నూల్ ఏరియా జనరల్ ఆస్పత్రి డాక్టర్ రోహిత్ కుమార్, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భాగ్యమ్మ, స్టాఫ్ నర్స్ భాగ్యమ్మ, ఏఎన్ఎం నాగమణి, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మి నరసింహ గౌడ్, సంపత్ కుమార్, గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ లతా, గురుకుల బాలుర కళాశాల అకుల్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన పురస్కరించుకుని వెల్దండ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు యెన్నం భూపతిరెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి శనివారం ఆయనను కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యకర్తలు నిర్వహించిన జన్మదిన వేడుకలలో పాల్గొని మంత్రి కృష్ణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు విడుదల చేసి కృషి చేయాలని వారు కోరారు.

కవిత్వం చైతన్యాన్ని, సామాజిక బాధ్యతను ఇస్తుంది

- **ప్రముఖ కవి విమర్శకులు సీతారాం**

నవతెలంగాణ-కందనూలు



కవిత్వం చైతన్యాన్ని, సామాజిక బాధ్యతను ఇస్తుందని, మనిషిలోని సృజనాత్మకను బయటికి తీస్తుందని ప్రముఖ కవి సీతారం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశం హాల్‌లో తెలంగాణ భాషా సాంస్కృతిక వేదిక నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా కవిత్వం నిర్మాణం, పై వర్క్ షాపు నిర్వహించారు. ఈ సభకు నెలపొడుపు సాహితీ వేదిక ప్రధాన కార్యదర్శి పి.వహీద్ ఖాన్ సభాధ్యక్షత వహించారు. ఈ వర్క్ షాపును ప్రముఖ కవి సీతారాం ప్రారంభిస్తూ కవిత్వం సమాజంలో మార్పు తెస్తుందన్నారు. ఉన్మాదాలు ఉత్పాతాలు, దోపిడీ నుండి మూఢచారాల నుండి చైతన్యం చేసేదే కవిత్వమని, శ్రామిక చైతన్యం సామాజిక చైతన్యాల కవిత్వమే ఎక్కువ ఆదరణ పొందుతదన్నారు. కవిత్వం ఎన్నో సామాజిక యుద్ధాలను ఎదుర్కోన్న అక్షర బావుట అన్నారు. విప్లవం ఉద్యమం ప్రేమ కరుణ పకృతి విధ్వంసం ఏదేని జీవితంలోని ప్రతి వస్తువులకు ప్రాణంపోసి కవితా వస్తువులని చేసిన ఘనత కవులదేనని అన్నారు. స్వాతంత్ర్య కాలం నుండి ఈ తెలంగాణ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర సాధన వరకు కవిత్వం పాత్ర గొప్పగా ఉందన్నారు. ప్రతి కదలికను కవిత్వం చేయడమే లక్ష్యంగా ఉండాలన్నారు. కవిత్వంలో నిర్మాణం వాటిల్లో ఉన్న మెలుకువలు అభివ్యక్తి, ఎత్తుగడ, శిల్పం, శైలి, నిర్మాణం, గాఢత, అలంకారం, మాండలికం తదితర అంశాలపై అయిదు గ్రూపులుగా విభజించి కవులచేత కవిత్వం రాయించారు. కవిత్వం సమాజాన్ని మేల్కోల్పేటట్లుగా ప్రజల గొంతుకగా దోపిడిని అవినీతిని ఎదిరించి నిలదీసే కవిత్వం ఈ నేల నుండి దుందుభిలా ప్రవహించాలని కోరారు. అనంతరం జిల్లా నలుమూలల నుండి వచ్చిన కవులు తమ కవిత్వాన్ని కవి సమ్మేళనంలో వినిపించారు. కవి సమ్మేళనానికి ఎదిరేపల్లి కాశన్న సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కోట్ల వెంకటేశ్వర రెడ్డి, భీంపల్లి శ్రీకాంత్ ప్రసంగించారు. ప్రముఖ కవి సీతారాంను నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం నిర్వహించే పాటపై వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా శాసన మండలి సభ్యులు కవి గాయకులు దేశపతి శ్రీనివాస్, ప్రధాన వక్తగా కేంద్ర సైట్ అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య, గౌరవ అధ్యక్షులు కందికొండ మోహన్, కార్యదర్శి కల్వకోలు మద్దిలేటి, ముచ్చర్ల దినకర్, కోశాధికారి నీరటి బాలీశ్వర్, నాగవరం బాల్‌రాం, కోట్ల గౌతమ్, జయ ప్రకాష్, విజయ్ కాంత్, గడ్డంపల్లి భూపాల్ రెడ్డి, గౌస్ పాష, దేవదానం గఫార్, చిక్కొండ్ర రవి తదితరులు పాల్గొన్నారు.

నాయకులు ప్రజలకు సాయం చేసేలా ఉండాలి : ఎమ్మెల్యే

తిమ్మాజీపేట : మండలంలో ఉన్న నాయకులు తమ గ్రామాల్లో ఉన్న ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కరించే విధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండే ప్రజల కోసం పనులు చేయడం మొదలుపెట్టిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట రామిరెడ్డి, మల్లయ్య గౌడ్, వివేక్ రెడ్డి, నాగసాయిలు భాస్కర్ రెడ్డి, లింగం రవీందర్ రెడ్డి, దానం బాలరాజ్, ముబారక్, నేరాలపల్లి మనోహర్, దామోదర్‌రెడ్డి, మాధవులు, నరసింహారెడ్డి, మురళిగౌడ్ పాల్గొన్నారు.



వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ-తిమ్మాజీపేట

మండలంలోని గోరిట గ్రామంలో శనివారం నేషనల్ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో జీరియాట్రిక్ వయో వృద్ధుల కోసం నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 50ఏళ్ల పైబడిన 110మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సురేష్ తెలిపారు. కార్యక్రమంలో వైద్య అధికారులు మంజుల, అజహర్ అహ్మద్, సరిత, ఫార్మసిస్ట్ వెంకటస్వామి స్వామి శ్రీనివాసులున్నారు.

'పబ్లిక్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-వంగూరు

మండల కేంద్రంలో పబ్లిక్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. 27 గ్రామ పంచాయతీల ప్రజలు పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, బ్యాంకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనుల నిమిత్తం మండలానికి వస్తే పనులు కాక ఒక ఎత్తు ఇబ్బంది పడితే, మరుగుదొడ్లు లేక ఎంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఐటీబీ బ్యాంకు దగ్గరికి వస్తే మహిళలు మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడుతుందని అంటున్నారు. గతంలో ప్రజా మరుగుదొడ్లు సాంక్షన్ అయినవి నిర్మాణం చేపట్టాలన్నారు. కానీ నిర్మాణం చేసిన దాఖలాలు లేవని తెలిపారు. కావున ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా శ్రద్ధ వహించి రెండు మూడు చోట్ల స్థలాన్ని గుర్తించి పబ్లిక్ మరుగుదొడ్లు వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ నుంచి గగ్గలపల్లి వెళ్లే దారిలో చందాయపల్లి శివారు పచ్చటి పొలాల మధ్యలో మున్సిపల్ వాహనాలు చెత్తను దంపు చేయడంతో పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతుండంతో పక్కలో ఉన్న పొలాల్లో పనిచేయడానికి కూలీలు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుచున్నారు.

'మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం'

నవ తెలంగాణ-వెల్దండ

వెల్దండ మండలం ఉమ్మడి చెదురుపల్లి గ్రామ పంచాయతీ రావిచెట్టు భావి తండా చెందిన రాత్లావత్ కిరణ్ రోడ్డు ప్రమాదంలో, బొల్లిగుట్ట తాండాకు చెందిన వడ్త్యావత్ జీవుల గుండెపోటుతో మృతి చెందారు. మృతుల కుటుంబాలను మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ శనివారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం కిరణ్ కుటుంబానికి రూ.10వేలు, జీవుల కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే బొల్లిగుట్ట తండాకు చెందిన దేవేందర్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ విశ్రాంతి తీసుకుంటున్నాడు. దేవేందర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో చల్లా మధుసూదన్ రెడ్డి, పోలే అశోక్, దస్ సింగ్, శ్రీను, అభ్రము పాల్గొన్నారు.

కన్న తండ్రిని చంపిన కసాయి కొడుకు



తెలకపల్లి : మద్యం మత్తులో పడి జులాయిగా తిరుగుతూ కసాయి కొడుకు కన్న తండ్రిని అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటన మండలంలో చోటుచేసు కుంది. స్థానిక ఎస్ఐ బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గట్టునెల్లికుదురు గ్రామానికి చెందిన బింగి మల్లేష్ చెడు వ్యసనాలకు, మద్యానికి బానిస అయ్యి ఎటువంటి బాధ్యత లేకుండా పని చేయకుండా గ్రామంలో జులాయిగా తిరుగుతుండడంతో శుక్రవారం రాత్రి తండ్రి బింగి సుల్తాన్(52) కొడుకును మద్యం మానాలని బాధ్యతగా పనిచేసుకోవాలని మంద లించగా మద్యం మత్తులో ఉన్న మల్లేష్ ఇంట్లో మంచంపై నిద్రిస్తున్న తండ్రిపై అతి కిరాతకంగా గొడ్డలితో ఎదపైన, గొంతుపైన నరికి చంపినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య బింగి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ హత్యతో గ్రామంలో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేశారు. కన్న తండ్రిని హత్య చేసిన బింగి మల్లేష్‌ను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరారు.

నవతెలంగాణ
గద్వాల -నారాయణపేట
ఆదివారం | ఆగస్టు 11, 2024 | www.navatelangana.com

చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తా

- కాల్వలను ఎమ్మెల్యే పరిశీలన



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామంలోని సంబంధించిన కాల్వలను శనివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరంలో కాల్వలకు సంబంధించి మరమ్మత్తు పనులను త్వరిత గతిన చేయించి ఈ సంవత్సరం చివరి ఆయకట్టుకు నీరు అందే విధంగా కృషి చేశామన్నారు.ర్యాలంపాడు రిజర్వాయర్ ను పూర్తిస్థాయి నీటిమట్టం నాలుగు టీఎంసీలు కానీ లీకేజీ కారణాలవల్ల కేవలం 1:30 టీఎంసీల నిలవ ఉంచడం జరిగింది ఈ సమస్యను ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకువేళ్లామన్నారు. త్వరలోనే నిపుణుల కమిటీ వేసి సమస్యను పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ సంవత్సరం చివరి ఆయకట్టు వరకు నీరు అందించడం జరిగిందన్నారు. ర్యాలంపాడు రిజర్వాయర్ ను లీకేజీలను త్వరలోనే పనులు పూర్తి చేసి పూర్తి సామర్థ్యం నీటిని పెంచే విధంగా రెండు పంటలకు అదే విధంగా కృషి చేస్తాం పేర్కొన్నారు.ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ విజయ్,మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరుకుందు హనుమంతు,తిమ్మారెడ్డి, రంగారెడ్డి,గోపాల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యకు ప్రభుత్వం చట్ట బద్ధత కల్పించాలి

- మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు



నవతెలంగాణ -గట్టు

బాలికల ఉచిత ఉన్నత విద్యకు ప్రభుత్వం చట్ట బద్ధత కల్పించాలని మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు అన్నారు.పట్టణ కేంద్రంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమైక్య టీఏ ఎస్ఎస్ గట్టు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు మాట్లాడుతూ బాలికల ఉచిత ఉన్నత విద్యకు ప్రభుత్వం చట్ట బద్ధత కల్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగం నిర్దేశించినట్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిరుపేదలకు 25శాతం రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేసి పేద బాల బాలికలకు నాణ్యమైన విద్యను అందించవలసిన అవసర ముందన్నారు.ప్రతి విద్యార్థి బాగా చదువుకొని గట్టు మండలానికి రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలని కోరారు. ప్రతి విద్యార్థి బడి బయట కాకుండా బడి లోపల ఉండేలా ప్రతి ఒకరికి అవగాహన కల్పించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంవీఎఫ్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ భాస్కర్, గురుకుల ప్రిన్సిపల్ శోభారాణి, గద్వాల్ కోఆర్డినేటర్ ఎం.సాయికుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా :బీఆర్ఎస్



నవతెలంగాణ- ధరూర్

కేటి దొడ్డి మండలంలోని పాగుంట గ్రామంలో గట్టుమీద వెలిసిన వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహి ంచారు.అంతక ముందు, పాగుంట వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ.నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా నిర్మోహమాటంగా తన వద్దకు వచ్చి చెప్పాలని ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే విఫలం అయిందన్నారు.ప్రభుత్వంపై ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైందని వారన్నారు.త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త కు భవిష్యత్తులో మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం,బాసు హనుమంతు నాయుడు ను వివిధ గ్రామల పార్టీ కార్యకర్తలు, ప్రజలు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోనేష్,రాము,శేఖర్ నాయుడు, తిరుమల, గోవిందు, ఇర్కిచేడు జగదీష్,కృష్ణారెడ్డి,అంజిరెడ్డి, రహిమద్,అనుసర్,పాగుంట లక్ష్మీపతి,ఈర్ల బండ గోవిందు,వీరారెడ్డి,తిరుప,కిషన్ రెడ్డి,కొండాపురం ప్రహల్లాద్, పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ అసెంబ్లీ అధ్యక్షులుగా మ్యాతారి గోపాల్

నవతెలంగాణ- నర్వ

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులుగా రాయికోడు గ్రామానికి చెందిన మ్యాతరి గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నయ్య ఆధ్వర్యంలో జిల్లా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో, నియోజకవర్గాల వారీగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జ్ ఎడ్ల కురుమయ్య,కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి జిందప్ప,అసెంబ్లీ నాయకులు గణేష్,మండల నాయకులు సందకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయ రాఘవేంద్ర స్వామికి మొక్కులు తీర్చుకున్న ఎమ్మార్పీఎస్ మిత్రబృందం

నవతెలంగాణ- గట్టు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి చేపట్టిన ఎబీ సీడీ వర్గీకరణ ఉద్యమ బిల్లు సుప్రీం కోర్టు లో ఎస్సీ మాదిగ ఉపకులాల ప్రజలకు స్పష్టమైన ఫలితం రావడంతో శనివారం జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మా ర్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ మాదిగ వారి మిత్రబృందం ఆధ్వ ర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లాలోని మంత్రాలయం రాఘవేంద్ర స్వామికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.....గతంలో మంత్రాలయం రాఘవేంద్ర సన్నిధిలో కి దైవ దర్శనం కు వచ్చినప్పుడు సుప్రీంకోర్టు లో ఎబీసీడీ వర్గీకరణ బిల్లు పాస్ అయ్యేందుకు స్వామి ఆశీస్సులు కావాలని కోరుకున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే ఎబిసిడి వర్గీకరణ ఉద్యమ బిల్లు పాసైన నేపథ్యంలో ఆఆనందంలో స్వామి వారికి మా మిత్ర బృందం ఆధ్వర్యంలో మొక్కులు తీర్చుకున్నట్లు తెలిపారుఈ కార్యక్ర మంలో గుర్రం బాయి కువేస్, గజ్జి శివ,బండారి ఈరన్న, నరసింహులు, అశోక్, కిరణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం





నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శనివారం టీఎస్ యూటీఎఫ్ 50 వసంతాల సందర్భంగా యూటీఎఫ్ జెండా ను సీనియర్ నాయకులు రామన్ గౌడ్ ఆవిష్కరించారు. తదనంతరం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు తిప్పన్న అధ్యకతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రామన్ గౌడ్ మాట్లాడుతూ విద్యారంగాన్ని సమైక్యపరిచి అన్ని ప్రాంతాల, అన్ని మేనేజ్మెంట్ల, అన్ని క్యాడర్ల సమైక్య సంఘంగా చారిత్రక అవసరంగా 1974 ఆగష్టు 10 న ఏర్పడిన సంస్థ యూటీఎఫ్ అన్నారు. యూటీఎఫ్ ఏర్పడిన వెంటనే అత్యవసర పరిస్థితి ఏర్పడిన లెక్కచేయకుండా ఉపాధ్యాయుల పక్షాన నిలిచిందన్నారు. అనంతరం సీనియర్ నాయకులు స్వామి మాట్లాడుతూ రీగ్రూపింగ్ స్కేల్, పే స్కేల్ పెంపుదలకు, ఉపాధ్యాయుల జీతాలు 010 ద్వారా చెల్లించటం, ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే కౌన్సిలింగ్ జిఓ సాధన తో పాటు, అప్రెంటీస్ విధానం రద్దు మరియు నోషనల్ ఇంక్రిమెంట్లు సమస్యల కోసం సమైక్యంగాను అగ్రభాగనా నిలిచి పోరాడిన సంఘం యూటీఎఫ్ అన్నారు. 2007తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలో యూటిఎఫ్ బలపరిచిన 7 మంది ఎమ్మెల్సీలు గెలిచి విద్యారంగానికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిప్పన్న, ప్రధాన కార్యదర్శి మునుగాల గోపాల్, సీనియర్ నాయకులు రామన్ గౌడ్, స్వామి, స్వామి రెడ్డి, చక్రధర్, హుస్సేన్, మోహన్ కుమార్, చిరంజీవి నాయుడు, సుదర్శన్, బీచుపల్లి,కెన్నేడి రవికుమార్, శ్రీధర్, మాధవన్, ఆంజనేయులు,పరుశరాముడు భరత్ కుమార్ పాల్గొన్నారు.

నారాయణపేట :జిల్లా కేంద్రంలో శనివారం యూటీఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బాలాజీ ఉద్యమ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా హక్కులు - బాధ్యతలు రెండు నేత్రాలుగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా అభ్యుదయ, శాస్త్రీయ దృక్పథంతో, ఉద్యమస్ఫూర్తితో పనిస్తుం దన్నారు. నిరంతరం ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తూ 1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన యూటిఎఫ్ కు 50 సంవత్సరాలు పూర్తయి 51వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే. భీమయ్య, వెంకట నాయక్, శశిరేఖ, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ల దొంగతనం కేసును చేదించిన పోలీసులు

నవతెలంగాణ -నారాయణపేట

నారాయణపేట పోలీస్ స్టేషన్లో శనివారం సాయంత్రం మూడు దొంగతనం కేసులకు సంబంధించి డిఎస్పి ఎన్ లింగయ్య పత్రిక సమావేశం ఏర్పాటు చేసి వారి నిందితుల వివరాలు వెల్లడించి రిమా ండ్ తరలించామని తెలిపారు. నారాయణపేట పట్టణంలోని శాసన్ పల్లి రోడ్డులో గల భరత్ గ్యాస్ ఏజెన్సీలో గోదాములో ఈ నెల 8వ తేదీన గుర్తుతెలియని వ్యక్తులు 25 గ్యాస్ సిలిండర్లు దొంగతనం చేసినట్లు సింగర్ బేస్ కు చెందిన పాలాది సతీష్ కుమార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. యొక్క కేసును పోలీసులు 24 గంటల్లో చేదిం చారు. నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య శనివారం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో దొంగను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడి ంచారు. తేది 8-8 -2024 ఇట్టి విషయం పై నారా యణపేట పట్టణ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి కేసు ను నారాయణపేట పట్టణ పోలీసులు 24 గంటలలో చేదించారు. కేసు వివరలోకి వెళ్ళగా నారా యణ పేట గాంది నగర్ కు చెందిన నింది తుడు నగిరి ఆనంద్ కొంత కాలంగా భారత్ గ్యాస్ ఏజెన్సీ లో డెలివరీ బాయ్ గా పని చేసి ఇటీవల మానివేసి నాడని, నిందితుడు తాగుడుకి



బానిసై, అప్పులు ఎక్కువై ఎలాగైనా డబ్బులు సంపాదించలనే ఉద్దేశ్యం తో గాను గ్యాస్ సిలిండర్లను దొంగా లించాలనే ఉద్దేశ్యంతో ఇంతకు ముందు తనకు పరిచయం ఉన్న ఆటోలో నిటి సరపరా చేసే నర్సి ములు అనే వ్యక్తి సహాయంతో ముందస్తు పథకం ప్రకారము రాత్రి సమయంలో నర్సిములు తో కలిసి శాసన్ పల్లి రోడ్ లో గల భారత్ గ్యాస్ గ్యాస్ గోదం వద్దకు వెళ్లి దాని లోపల తాళం పగలగొట్టి ఇద్దరు కలిసి నరసింహ ఆటోలో 25 సిలిండర్ లను తిసుకోచి ఇంట్లో దాచి పెట్టినారు. శనివారం తేదీ 9 -8 -2024 నాడు ఆ గ్యాస్ సిలిండర్లను అమ్మడ ానికై వెల్తుంటే నారాయణపేట పట్టణ పోలీస్ వారు ఆట్టి ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆటో ను మరియు దొంగలించిన 25 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వీటి విలువ మొత్తం అందాజ 87,500 రూ. ఉంటుందని డిఎస్పి తెలిపారు. 24 గంటల్లో కేసును చేదించిన పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

దొంగ దొరికాడు

భైరంకొండ గ్రామం కు చెందిన చాపలి విజయలక్ష్మి ఇంట్లో తేదీ 7-8-24 రోజు గుర్తుతేలియని వ్యక్తులు దొంగతనం చేశారని పోలీస్ షన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దొంగను 48 గంటల్లో నిందితుని పట్టుకుని స్టేషనుకు తరలించారు.కేసు వివరలోకి వెళ్ళగా, నిందితుడు జాజాపూర్ గ్రామం కు చెందిన మన్నే వెంకటేష్ త్రాగుడుకి బానిసై ఎలాగైనా డబ్బులు సంపాదించలనే ఉద్దేశ్యంతో దొంగతనం చెయ్యాలనే ఉదేశ్యంతో భైరంకొండ గ్రామ చివర లో గల తెరిచి ఉంచిన ఇంట్లో అలమారులో ఉన్న బంగారు చైన్,పుస్తెల తాడు ను దొంగలించి, చైన్ ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తికి అమ్మాడు. మిగతా దొంగలించిన పుస్తెల తాడును శనివారం అమ్మడనికై నారాయణపేట కు రాగా పోలీస్ వారు నిందుతుని పట్టుకొని పుస్తెల తాడును స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ మొత్తం అందాజ 70 వేల రూపాయలు ఉంటుందని డిఎస్పి ఎన్. లింగయ్య శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. నిందితుని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి ఎన్. లింగయ్య తెలిపారు. వరుసగా జరిగిన దొంగతనాల కేసులలో పోలీసులు 48 గంటలలో కేసులను ఛేదించి నందు వలన ఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్స్ రాము, ఆంజనేయులు, లింగమూర్తి, యాదయ్య, మల్లేష్, రాజు లను డీఎస్పీ అభినందించి రివార్డ్ ఇచ్చారు.

కంచు విగ్రహం తో మోసం

- నమ్మించి మోసం చేసిన కిలాడి

అందాజ నెల రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని పళ్ళ వీధికి చెందిన అనిమొల్ల శివరాజ్ యొక్క తండ్రి కొంతకాలం క్రితం స్వర్గస్తులయ్యారు. అతని తల్లి ఆరోగ్యం కూడా గతకొద్ది రోజులుగా బాగోలేదు, దాంతో తెలిసిన్న వాళ్ళు ఇంట్లో బాగు చేయించుకోవాలనిచెప్పగా, తెలిసిన వారి ద్వారా బారం కుంటకు చెందిన గజ్జెలి నరేష్ రిశాంత్ ను సంప్రదిచంగా అతను మీ ఇంట్లో పూజలు చేస్తా మీ ఇంట్లో ఉన్న చెడును బయటకు తీస్తా అని నమ్మ పలికాడు. ఆయన మాటలు నమ్మి వారి ఇంట్లో ఒక మూలకు గుంత తవ్వించి అందులో పసుపు, కుంకుమ్మ, కోబరికాయ లు వేసి పూజలు చేస్తునట్లు నమ్మించి, వారికి తెలియకుండా ఆ గుంత లో ఒక కంచు శివుని విగ్రహం దాచి పెట్టి, అది త్రవ్వుతూ ఉంటె దొరికినట్లు నమ్మించి దాని ద్వారా ఇంట్లో ఉన్న అరిష్టం పోయి మీ బాధలు అన్ని ఇప్పటినుండి తొలగిపోతాయి అని తెలిపినాడు. అట్టి శివుని విగ్రహం తో పాటు మరొక వస్తువును తీసి సరఫ్ బజార్ లో అమ్మడానికి వెళ్లారు. తనతో పాటు తీసుకెళ్ళినా వేరే వస్తువును కరిగించి దాని ద్వారా వచ్చిన ఇత్తడి బిస్కేటు ను ఇచ్చి ఇంట్లో పెట్టుకోమని చెప్పి సదరు వ్యక్తి దగ్గర బలవంతంగా (నలభై వేల రూపాయలు) 40 వేల రూపాయలు తీసుకొన్నాడు. తరవాత పిర్యాదు దారుడు ఇట్టి విషయములో మోసపోయనని గ్రహించి తేదీ 9 -8 -2024 రోజు నారాయ ణపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా శనివారం రోజు నిందితున్ని సత్యనారాయణ చౌరస్తా లో పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలి ంచారు. అతని వద్ద నుండి అతను మోసం చేయుటకు ఉపయోగించిన కంచు శివుని విగ్రహాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని డిఎస్పీ విలేకరుల సమావేశంలో తెలిపారు.



వయనాడ్ వరద బాధితులకు అండగా ఉందాం : సీఐటీయూ



మల్దకల్: మండల కేంద్రంలో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలో ఏర్పడిన విపరీత వరదలు విరిగిపడిన కొండ చర్యల వల్ల100 లది మంది మరణించారని అక్కడి బాధితులకు ప్రజలు అందరు అండగా ఉండాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వి వి నరసింహ అన్నారు. కేరళ వరద బాధితుల అండగా శనివారం స్థానిక మల్దకల్ గ్రామంలో ప్రజల నుంచి విరాళాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయనాడ్లో భారీ వర్షాలు ఆకస్మిక వరదలతో కొండ చర్యలు విరిగిపడి దాదాపు 100 లది మందికి పైగా మరణించారని తెలిపారు. వందలాది మందికి గాయపడ్డారని అన్నారు. ప్రాణ నష్టం తో పాటు విపరీతమైన ఆస్తి నష్టం జరిగిందని నిరాశ్రయులైన పేదల కోసం అక్కడి ప్రజా ప్రభుత్వం అనేక సహాయక చర్యలు చేపట్టిందని అన్నారు, ఈ ఆపద సమయంలో కేరళ ప్రజలకు అండగ దేశవ్యాప్తంగా ప్రజలు సహాయ సహకారాలు అందిస్తున్నారని మనం కూడా మన వంతు వీలైనంత సహకారం అందించాలని ప్రజలను కోరారు, మల్దకల్ గ్రామ ప్రజలకు సీఐటీయూ మండల కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్ర మంలో మండలకన్వీనర్ గంగన్న ఐద్వా జిల్లా కార్యదర్శి .నర్మద , హమలిలు నగేష్, తిమోతి, అనందు,రసూల్, గర్లపాడునర్సింహా తదితరులు పాల్గొన్నారు

నారదగడ్డ మఠం ఆస్తుల నిర్వహణపై ప్రజల అభిప్రాయ సేకరణ

- హైకోర్ట్ ఆదేశాల మేరకు కదిలిన యంత్రాంగం.
- భక్తుల అభిప్రాయాలను సేకరించిన రాయచూరు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ , జిల్లా అధికారులు



నవతెలంగాణ- ధరూర్

ధరూర్ మండలంలోని నెట్టెంపాడు గ్రామ సమీపంలో కృష్ణానది మధ్యలో ఉన్న శ్రీ నారదగడ్డ చెన్న బసవేశ్వర స్వామి దేవస్థానానికి పూర్వకాలం నుంచి ఆస్తుల వివాదం నెలకొంది. గత 18 సంవత్సరాల క్రితం కర్ణాటక రాష్ట్రం సిర్వార్ తాలూకా కొటేకల్ మఠం దేవస్థానానికి సంబంధించిన శివకుమార్ అనే స్వామి నారదగడ్డ చెన్న బసవేశ్వర మఠం దేవస్థానానికి నేనే పీఠాధిపతినని ఆ దేవస్థానకు సంబంధించిన ఆస్తులన్నీ కూడా , నాకే చెందుతాయని హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. నెం. 202656/2014. కేసుకు సంబంధించి కలబురిగి హైకోర్టులో పిటిషన్ వేశారు. అట్టి కేసుకు సంబంధించి హైకోర్టు రాయచూర్ జిల్లా కలెక్టర్, తహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేయగా శనివారం కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కలెక్టర్ నితీష్, అడిషనల్ కలెక్టర్ మహబూబ్ తహసీల్దార్ సురేష్ వర్మ, సంబంధిత అధికారులు సూక్షేత్ర శ్రీ నారదగడ్డ చెన్నబసవేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకున్నారు. ఆస్తుల నిర్వహణపై విచారణ చేపట్టి భక్తుల అభిప్రాయాలను సేకరించారు.ఇందుకు సంబంధించి భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ కర్ణాటక రాష్ట్రం సిర్వార్ తాలూకా కొట్టేకల్ శివకుమార్ స్వామి వేసిన పిటీషన్ మేము వ్యతిరేకిస్తున్నామని రాయచూరు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు భక్తులు తమ అభిప్రాయాలను తెలిపారు. అనంతపురం జిల్లా ఉరవకొండ చెన్న బసవేశ్వర స్వామినె నారదగడ్డ చెన్న బసవేశ్వర దేవస్థానానికి పీఠాధిపతిగా ఉండాలని వారిని భక్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలకు సంబం ధించి అయా గ్రామాల ,బూడిదపాడు,నెట్టెంపాడు,నాగర్ దొడ్డి, ధ్యాగదొడ్డి, ఉప్పేరు, గార్లపాడు, చింతరేవుల, పెద్దకురం, అనుగొండ, ముస్లాయిపల్లి, సర్జాపురం, యాపలదిన్నె,గాజు లపాడు భక్తులు పాల్గొన్నారు.

నాలుగు లైన్ల రోడ్డుగా నిర్మించాలని ప్లే కార్డులతో సీపీఐ(ఎం) నిరసన



నవతెలంగాణ- మక్తల్

మక్తల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పూర్తిగా పాడైన మక్తల్, నారాయణపేట రహదారి స్థానంలో నాలుగు లైన్ల రహదారిని నిర్మించాలని ప్లే కార్డు ప్రదర్శించి నిరసన చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నారాయణపేట మక్తల్ రోడ్డు అడుగడుగునా గుంతలతో ప్రయాణికులకు వాహనదారులకు తీవ్ర అసౌకర్యంగా మారినందుకు,ఈ రోడ్డుపై రద్దీ పెరిగిం దన్నారు. వెంటనే నాలుగు లైన్ల రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఏరియా కమిటీ కార్యదర్శి పి. ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజ్, ఆంజనేయులు, లక్ష్మన్న, గజలప్ప, చంద్రాములు, సూర్య ప్రకాష్ ఎస్ అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



గట్టు : తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలకు ఆట, పాట కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రత, బాల కార్మిక నిర్మూలన,పచ్చదనం తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ఆదేశాలతో డీపీఆర్ఓ రఫీ యుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం గట్టు మండలంలోని తప్పెట్ల మొరుసు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు దరిచేరవని పాట ద్వారా అవగాహన కల్పించారు.నేటి బాలలే రేపటి పౌరులుగా వారిని మంచిగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కేశవులు, ప్రసాద్, రమాదేవి, స్వామి, భూపతి, రాహుల్, కృష్ణ, హజ్రత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు : సీపీఐ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కమ్యునిస్టు పార్టీ సిపిఐ ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల్ నరసింహ పిలుపు ఇచ్చారు. శనివారం సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని గద్వాల పట్టణంలోని వాల్మీకి భవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి బాల్ నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ మోడీ పాలనలో ఇండియా ధనవంతుల చేతులోకి వెళ్లి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మతమంటూ అభివృద్ధి ప్రజల అవసరాలను జీవితాలను గాలికొదిలేసినారన్నారు. ప్రజలకు జీవన ప్రమాణాలు పెంచకుండా ఉపాధి అవకాశాలు కల్పించకుండా కొద్ది మంది పెట్టుబడి దారుల ప్రయోజనాలకోసం చట్టాలు చేయడం అంటే దేశానికి భవిష్యత్ లేకుండా చేయడమేనన్నారు.ప్రభుత్వ రంగాలను బాగు చేయకుండా మొత్తం ప్రైవేటీ కరణ చేయడమంటే అత్యధిక జనాభా పేద వర్గాలున్న ఈ దేశం ఎట్లా నిలబడగలుగుతుందని ప్రశ్నించారు. అందుకే ప్రజలు సామాన్యుల కోసం నిరంతరంగా త్యాగాలు పోరాటాలు చేసే కమ్యునిస్టు పార్టీలు బలపడినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని స్పష్టం చేశారు నేడు కమ్యూనిస్టులు బలంగా ఉండింటే పెట్టు బడిదారుల ఆటలు సాగేవి కావన్నారు దురదృష్టవశాత్తూ పెట్టుబడిదారులు మతోన్మాదులు కమ్యూనిస్టుల మీద విషం కక్కుతూ దుష్ప్రచారం చేస్తూ వాళ్ళ దోపిడీ కాలాన్ని నడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తచేశారు. రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వంలో సీపీఐ పార్టీ అభివృద్ధి విషయంలో సహకారం ఇస్తూనే ప్రజల బాగోగుల కోసం పోరాటాలు ఎత్తుకొని ఆయా పాలకులకు గుర్తు చేస్తామన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా లో పెండింగ్ ప్రాజెక్టుల నెట్టమపాడు, గట్టు, తుమ్మిళ్ల ఎత్తిపోతుల ప్రాజెక్టులను పూర్తి చేసి ర్యాలం పాడు రిజర్వాయర్లను పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో ప్రాజెక్టుల సందర్శన సీపీఐ ఎంఎల్ఏ సాంబశివ రావు తో కలసి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి డి ఆంజనేయులు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెద్దబాబు రవి కృష్ణ ఆశన్న నాగార్జున గోపాల్ రావు సిద్ధప్ప చిన్నయ్య కాసిం బుచ్చన్న ప్రవీణ తదితలతో పాటు మీద ప్రజాసంఘాల నాయకులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు



నవతెలంగాణ ధరూర్

గద్వాల నియోజకవర్గ కె.టి. దొడ్డి మండలం కేంద్రంలో పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసు హన్మంతు నాయుడు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కె.టీ దొడ్డి మండలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.

జగదీష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ ధరూర్

ఇటీవలే గుండె పోటు మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శనివారం కె.టి దొడ్డి మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో జగదీష్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంటనే మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరుందర్, హనుమంతు, భీయ రాయుడు, రంగారెడ్డి,గోపాల్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలకు ఎమ్మెల్యే హాజరు

నవతెలంగాణ ధరూర్

గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుంత బాయ్ ఎల్లప్ప నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.అనంతరం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెనుగోనిపల్లి మాజీ సర్పంచ్ సూరి అన్న కుమారుని రిసెప్షన్ వేడుకలు పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరుకుందు హనుమంతు కొండయ్య డి నారాయణ, రంగారెడ్డి, గోపాల్, గంట రమేష్, శ్రీరాములు , గద్వాల కిష్టప్ప హరికృష్ణ బుడ్డ రాములు హెచ్ నర్సింలు హెచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు